# వాక్యము శరీరధారియగుట

## క్రీస్తు శాస్త్రముపై లిగోనార్ వాఖ్య

గుర్తింపునకు సంబంధించిన ప్రశ్నలన్నీ క్రీస్తులో పరిష్కరించబడ్డాయి. క్రైస్తవులముగా, మన తలాంతులు మరియు నేపథ్యమును బట్టి కాదు, అవి ప్రాముఖ్యమైనవే, గాని విశ్వాసము ద్వారా క్రీస్తులో ఉండుటను బట్టి మనలను మనము నిరూపించుకొందుము, అందువలన మనము నూతన సృష్టి (2 కొరింథి 5:17). మన రక్షకుని యొక్క గుర్తింపు ఈ విషయాన్ని నిర్ధారిస్తుంది. ఆయన కుమారత్వము మరియు నెరవేర్చిన కార్యము రక్షణ యొక్క విస్తృతిని స్థాపిస్తుంది. దేవుని ఉగ్రత నుండి ఆశ్రయము పొందుటకు ఆయన బలమైన దుర్గమైయున్నాడు. ఆయన సమస్తమును మన సృష్టికర్త పరిపాలన క్రిందకు తీసుకొనివస్తాడు.

క్రైస్తవ సంఘము ప్రారంభము నుండి, క్రీస్తు ఉండినదానికి మరియు క్రీస్తు చేసినదానికి మధ్యనున్న ఎడబాయని సంబంధమును విశ్వాసులు ఒప్పుకొనుచున్నారు. ఆయన ఎమైయున్నాడో అనునది ఆయన కార్యమును గూర్చిన అవగాహన నిచ్చుచున్నది, మరియు ఆయన నెరవేర్చినది ఆయన కుమారత్వమును గూర్చిన వెలిగింపును కలుగజేయుచున్నది. కాబట్టి, క్రీస్తు యొక్క కుమారత్వమును సంఘము అర్థము చేసుకొనుటలో ఉండే లోపము ఆయన కార్యమును గూర్చి సంఘము అవగాహన చేసుకొనుట పై ప్రభావము చూపుచున్నది మరియు రెండువైపులా ఇది సత్యమైయున్నది. మన రక్షణకు సంబంధించిన ప్రతి వివాదము మరియు క్రీస్తులో ఉండుటయనగా ఏమిటి అనునవి క్రీస్తు యొక్క గుర్తింపును గూర్చిన మన అవగాహనను ముఖా-ముఖి చేయుచున్నది, ఏలయనగా ఆయన కుమారత్వము, నెరవేర్చిన కార్యమును గూర్చిన మన అవగాహన దైవశాస్త్రము మరియు దాని అభ్యాసము యొక్క సమస్త పరిధిని నిర్ధారిస్తుంది.

ఆ ప్రకారము, క్రీస్తు యొక్క కుమారత్వము మరియు నెరవేర్చిన కార్యమును గూర్చి లేఖనములు చెప్పుచున్న విషయమును మనము బాగుగా గ్రహించుట ప్రాముఖ్యమైనది. దానిని మనము సరిగ్గా పొందినట్లయితే, మన మిగతా దైవశాస్త్రమంతయు సరియైన స్థానములోనికి వచ్చును. క్రీస్తు ఎవరు మరియు సువార్త మహిమను మనము అవగాహన చేసుకొనునట్లు ఆయన చేసిన కార్యము ఏమిటి మరియు ఆయనలో మనము ఏమైయున్నామో తెలుసుకొనుటలో ఈ పరికరము మనకు సహకరిస్తుంది.

*ఆర్.సి. స్ప్రౌల్*
*అక్టోబర్, 2015*
*శాన్‌ఫోర్డ్, ఫ్లోరిడా.*

దేవుడు శరీరధారియగుటయందున్న
అద్భుతమును మరియు మర్మమును మేము ఒప్పుకొనుచున్నాము
మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారానైన
గొప్ప రక్షణయందు సంతోషిస్తున్నాము.
తండ్రి మరియు పరిశుద్ధాత్మ నందు
కుమారుడు సమస్తమును సృజించెను,
సమస్తమును వహించుచున్నాడు,
మరియు సమస్తమును నూతనపరెచెను.
నిజముగా దేవుడు,
ఆయన నిజముగా మనుష్యుడాయెను,
ఒకే వ్యక్తిలో రెండు స్వభావములు.
ఆయన కన్య మరియకు జన్మించెను,
మరియు మన మధ్యలో నివసించెను.
సిలువవేయబడి, మరణించి మరియు సమాధి చేయబడి,
మూడవ దినమున ఆయన లేచెను,
పరలోకమునకు ఆరోహణమాయెను.
మరియు మహిమతో, తీర్పుతో
తిరిగివచ్చును.
మనకొరకు,
ఆయన ధర్మశాస్త్రము నెరవేర్చెను,
పాపమునకు పరిహారమాయెను,
మరియు దేవుని ఉగ్రతను సమాధానపరిచెను.
ఆయన మన మురికి బట్టలను తీసివేసెను
మరియు తన నీతివస్త్రములను
మనకిచ్చెను.
ఆయన మన ప్రవక్త, యాజకుడు మరియు రాజు,
తన సంఘమును కట్టుచున్నాడు,
మనకొరకు విజ్ఞాపన చేయుచున్నాడు,
మరియు సమస్తమును పరిపాలించుచున్నాడు.
యేసు క్రీస్తు ప్రభువైయున్నాడు;
ఆయన పరిశుద్ధనామమును సదా స్తుతించుదము.
ఆమెన్.

లేఖన ఋజువుల ఆధారముగా

# ధృవీకరణలు & ఉపేక్షలు

**నిబంధన 1**

దేవుని యొక్క మార్పులేని వాక్యము లేదా లోగోస్ చరిత్ర నందు యేసుక్రీస్తు యొక్క అవతారమును, పరిశుద్ధ త్రిత్వములో రెండవ వ్యక్తిత్వమును, మేము ధృవీకరిస్తున్నాము.[1]

యేసు కేవలము మనుష్యుడు లేదా ఆది క్రైస్తవ సంఘము సృష్టించిన కల్పితమనే ఆక్షేపణను ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 2**

యేసు యొక్క దైవిక స్వభావము దైవమూలమైనది (***homoousious***) అందువలన, ఆయన తండ్రి, పరిశుద్ధాత్మతో సమానుడు మరియు సమనిత్యుడని మేము ధృవీకరిస్తున్నాము.[2]

యేసు కేవలము "దేవునివంటివాడు" (***homoousious***) లేదా ఆయన కుమారునిగా తండ్రి చేత స్వీకరించబడుటను, మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 3**

యేసుక్రీస్తు నిజముగా దేవుడు మరియు నిజముగా మానవుడు, ఒక్క దైవిక వ్యక్తిములోనే రెండు స్వభావములు ఏకమైయున్నాని చెప్పే ***Nicene*** మరియు ***Chalcedonian*** విశ్వాస తీర్మాణములను మేము ధృవీకరిస్తున్నాము.[3]

యేసు కేవలము మానవునిగా ప్రత్యక్షమగుటను మేము ఉపేక్షిస్తున్నాము మరియు ఏవిధముచేతనైనా యేసు దేవునికంటే తక్కువ అనే ఆక్షేపణను ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 4**

***Chalcedonain*** విశ్వాస తీర్మాణము ప్రకారం మిశ్రితము, సందిగ్ధము, విభేదము లేదా భిన్నత్వము అనునవి లేకుండ క్రీస్తు యొక్క రెండు స్వభావములు ఆయన దైవిక వ్యక్తిత్వములో ఐక్యము చేయబడుటను మేము ధృవీకరిస్తున్నాము.[4]

రెండు స్వభావముల మధ్య వైరుధ్యము చూపి వేరు చేయుటను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 5**

తత్త్వములో ఐక్యత, అనగా మానవ అవతారములో దైవిక మరియు మానవ స్వభావములు రెండును వాటి గుణములను కలిగియుండుటను మరియు చెక్కు చెదరక నిలిచియుండుటను మేము ధృవీకరిస్తున్నాము.[5]

యేసు యొక్క మానవ స్వభావము దైవిక గుణము కలిగియున్నదనుటను మేము ఉపేక్షిస్తున్నాము; మానవ స్వభావమునకు దైవిక గుణము కలుగజేయుటను మేము ఉపేక్షిస్తున్నాము; మరియు మానవ అవతారములో తనను తాను "రిక్తునిగా" చేసుకొనుటలో యేసు తన దైవిక గుణములను ప్రక్కనపెట్టుట లేదా విడచిపెట్టుటను మేము ఉపేక్షిస్తున్నాము.

---

[1]ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను, ఆ వాక్యము శరీరధారియై, కృపా సత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి (యోహాను 1:1,14) కీర్తన 110:1; మత్తయి 3:17; 8:29; 16:16; మార్కు 1:1,11; 15:39; లూకా. 22:70; యోహాను 1:14; 10:30; 14:1; 20:28; గలతి. 4:4; ఫిలిప్పీ 2:6; కొలస్సీ 2:9; హెబ్రీ 5:7; 1యోహాను 5:20.కూడా చూడండి

[2]కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు (మత్తయి 28:19). యోహాను 3:15–16; 4:14; 6:54; 10:28; రోమా 5:21; 6:23; 2కొరింథీ 13:14; ఎఫెసీ 2:18; 2 తిమోతి 1:9; 1 పేతురు 5:10; యూదా 1:21. కూడా చూడండి

[3]ఏలయనగా దైవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. లూకా 1:35; యోహాను 10:30; రోమా 9:5; 1 తిమోతి 3:16; 1 పేతురు 3:18. కూడా చూడండి.

[4]అందుకు సీమోను పేతురు – నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు–సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్ర ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలుపరచలేదు (మత్తయి 16:16). లూకా 1:35,43; యోహాను 1:1,3; 8:58; 17:5; అపో.కా. 20:28; రోమా 1:3; 4:1; 9:5; 2 కొరింథీ 8:9; కొలస్సీ 2:9; 1 తిమోతి 3:16; 1 పేతురు 3:18; యూదా 1:4; ప్రకటన 1:8,17; 22:13.కూడా చూడండి.

[5]యేసుక్రీస్తు; శరీరమునుబట్టి దావీదు సంతానముగాను; మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను (రోమా 1:3–4). మత్తయి 9:10; 16:16; 19:28; యోహాను 1:1; 11:27, 35; 20:28; రోమా 9:5; ఎఫెసీ 1:20–22; కొలస్సీ. 1:16–17; 2:9–10; 1 తిమోతి 3:16; హెబ్రీ 1:3, 8–9; 1 పేతురు 3:18; 2 పేతురు 1:1 కూడా చూడండి

**నిబంధన 6**

యేసు సంపూర్ణమైన, సర్వోత్కృష్టమైన దేవుని స్వరూపమైయున్నారు మరియు ఆయన నిజముగా మనుష్యుడు అనునది ఆయన స్వరూపమును నిర్ధారించుచుండుటను మేము ధృవీకరిస్తున్నాము.[6]

యేసుని మానవ స్వరూపము కేవలము భ్రాంతి లేదా రక్తమాంసము, ఎముకులకు సంబంధించినదిగా "అగపడు" చున్నదనే **(*Docetism*)** ఆక్షేపణను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 7**

నిజమైన మనుష్యునిగా, సహజమైన భౌతిక పరిమితులను, సాధారణ దుర్బలత్వమును క్రీస్తు కలిగియున్నాడు మరియు పాపము మినహాయించి మిగతా అన్ని విషయాలలో ఆయన మనవలె ఉండుటను మేము ధృవీకరిస్తున్నాము.[7]

యేసు పాపము చేసాడనుటను మేము ఉపేక్షిస్తున్నాము మరియు శ్రమలను శోధనలను మరియు కష్టములను యేసు నిజముగా అనుభవించలేదనే ఏ ఆలోచననైనా మేము ఉపేక్షిస్తున్నాము. యథార్ధమైన మానవత్వములో పాపము స్వాభావికమైనదనుటను మరియు లేదా యేసుని పాపరహితత్వము ఆయన నిజమైన మానవత్వమునకు విరుద్ధమైనదనే ఆక్షేపణను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 8**

చారిత్రాత్మకమైన యేసు మానత్వము కలిగియుండెను, పరిశుద్ధాత్మ శక్తిచేత, కన్య మరియు గర్భము ధరించుటను మరియు జన్మనిచ్చుటను కూడా మేము ధృవీకరిస్తున్నాము.[8]

యేసు మేరి యొద్ద నుండి దైవిక స్వభావమును పొందియున్నాడు లేదా ఆయన పాపరాహిత్యము ఆమె యొద్ద నుండి కలిగినదనే ఏ ఆక్షేపణనైనా మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 9**

మొదటి ఆదాము అన్ని విధములా విఫలమైనప్పటికీ, కడపటి లేదా నూతన ఆదాము అయిన యేసు తన లక్ష్యమును నెరవేర్చుటలో సఫలమగుటను మేము ధృవీకరిస్తున్నాము.[9]

ఆదాము పతనము యొక్క పర్యవసానములు లేదా ఫలితాలు లేదా తన మానవత్వములో ఉన్న మూల పాపపు చెడుతనమును ఆదామునుండి యేసు వారసత్వముగా పొందుటను ఉపేక్షిస్తున్నాము.

---

[6]ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవి గాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను (కొలస్సీ. 1:15-16). రోమా 8:29; 2కొరింథి 4:4-6; ఎఫెసీ 4:20-24; హెబ్రీ 1:3-4. కూడా చూడండి.

[7]కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమును గల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయగలవాడైయున్నాడు (హెబ్రీ. 2:17-18). మీకా 5:2; లూకా 2:52; రోమా 8:3; గలతీ 4:4; ఫిలిప్పీ. 2:8; హెబ్రీ 7:18.కూడా చూడండి.

[8]ఆరవ నెలలో గబ్రియేలు దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యకయొద్దకు దేవుని చేత పంపబడెను (లూకా 1:26-27). మత్తయి 1:23, లూకా 1:31,35; రోమా 1:3; గలతీ 4:4. కూడా చూడండి.

[9]ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు. అయినను ఆదాముచేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారి మీద కూడా, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను; ఆదాము రాబోవువానికి గురుతైయుండెను. అయితే అపరాధము కలిగినట్టు కృపా వరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధమువలన అనేకులు చనిపోయినయెడల మరియెక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన దానమును, అనేకులకు విస్తరించెను. మరియు పాపము చేసిన యొకనివలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధ మూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను; కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవముగలవారై, మరి నిశ్చయముగా వచ్చినదై, మనుష్యులకందరికిని శిక్షావిధి కలుగటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్య కార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా, ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. మరియు అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను. అయినను పాపము మరణమును ఆధారము చేసుకొని యేలాగు ఏలెనో, అలాగే నిత్యజీవము కలుగుటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను (రోమా 5:12-21). 1 కొరింథీ 15:22, 45-49; 2:14-16 కూడా చూడండి.

**నిబంధన 10**

ధర్మశాస్త్రము ఆవశ్యకముగా కోరుచున్నదానిని తన క్రియాపూర్వకమైన, నిశ్చేష్టితమైన విధేయత ద్వారా యేసు పరిపూర్ణముగా నెరవేర్చియున్నాడనియు మరియు తన పాప రహితమైన జీవితము, సిలువలో తన మరణం ద్వారా మన భారమును ఆయన భరించియున్నాడని మేము ధృఢీకరిస్తున్నాము.[10]

దేవుని ధర్మశాస్త్రమును నెరవేర్చుటలో ఏ సందర్భములోనైనా యేసు విఫలమైనాడు లేదా దేవుని ధర్మశాస్త్రమును విసర్జించాడనుటను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 11**

దేవునికి, మనుష్యునికి యేసు ఒక్కడే మధ్యవర్తిగా నుండుటను మేము ధృఢీకరిస్తున్నాము.[11]

దేవుడు వెరోక అవతారమును కలిగియున్నాడు లేదా కలిగియుంటాడు మరియు యేసు క్రీస్తునకు మినహా వేరొక మానవ విమోచకుడు ఉన్నాడు లేదా ఉంటాడు అనే ఆక్షేపణను మేము ఉపేక్షిస్తున్నాము. క్రీస్తునకు వేరుగా వేరొక రక్షణ మార్గమును మరింతగా మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 12**

దేవుని ఉగ్రత మరియు తీర్పును సంతృప్తిపరచుటకు మనపాపముల కొరకై యేసు ప్రత్యమ్నాయ ప్రాయశ్చిత్తము చేయుటను మేము దృఢీకరిస్తున్నాము.[12]

యేసు మరణము ఒక మాదిరి మాత్రమే లేదా కేవలము సాతానుపై విజయము లేదా ఆయనకు క్రయధనముగా చెల్లించుటయే అనునది మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 13**

క్రీస్తు యొక్క విధేయత జీవితము మరియు మరణము వలన మనపాపము ఆయనకు ఆరోపించబడుటను మరియు విశ్వాసము ద్వారా ఆయన నీతిమత్వము మనకు ఆరోపించబడుటను మేము ధృఢీకరిస్తున్నాము.[13]

మన పాపము ఊరకనే అలసత్వము చేయబడుట లేదా మరుగు చేయబడుటను మేము ఉపేక్షిస్తున్నాము మరియు క్రీస్తు యొక్క నీతిమత్వము ఊరకనే మనకు ఆరోపించబడుటను కూడా మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 14**

విశ్వాసము ద్వారా మాత్రమే నీతిమంతులుగా తీర్చబడుదురు, అనగా క్రీస్తు యొక్క కుమారత్వము మరియు నెరవేర్చిన కార్యములో విశ్వాసముంచుట ద్వారా మాత్రమే ఒక పాపి దేవునియెదుట నీతిమంతునిగా తీర్చబడతాడనే విశ్వాస ప్రమాణమును మేము దృఢీకరిస్తున్నాము. మరియు విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడు విశ్వాస ప్రమాణమును ఉపేక్షించుట, సువార్తను ఉపేక్షించుటయని కూడా మేము దృఢీకరిస్తున్నాము.[14]

కృపను మనలోనికి చొప్పించుట ద్వారా, అనగా నీతిమత్వమును వారసత్వముగా పొందుట ద్వారా మాత్రమే నీతిగా చేయబడతాము లేదా భవిష్యత్తులో మనము నీతిమంతులుగా తీర్చబడుట మన నమ్మకత్వముపై ఆధారపడి యున్నదనుటను మేము ఉపేక్షిస్తున్నాము.

---

[10]ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు (రోమా 5:19). మత్తయి 3:15, యోహాను 8:29, 2 కొరింధీ 5:21; ఫిలో. 2:8; హెబ్రీ 5:8 కూడా చూడండి.

[11]దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే, ఆయన క్రీస్తు యేసను నరుడు (1 తిమోతి 2:5). యోబు 33:23-28; యోహాను 14:6; హెబ్రీ 9:15; 12:24 కూడా చూడండి.

[12]పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనపరచవలెనని క్రీస్తు యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటికాలమందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసము గల వానిని నీతిమంతునిగా తీర్చువాడనై యుండుటకు ఆయన అలాగు చేసెను (రోమా. 3:25-26). యెష్షయా 53; రోమా 5:6,8,15; 6:10; 7:4; 8:34; 14:9,15; 1 కొరింధీ 15:3, 14-15; ఎఫెసీ 5:2; 1 థెస్స 5:10; 2 తిమోతి 2:11; హెబ్రీ 2:17, 9:14-15; 10:14; 1 పేతురు 2:24-25; 3:18; 1 యోహాను 2:2; 4:10 కూడా చూడండి.

[13]ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా జేసెను (2 కొరింధీ 5:21). మత్తయి 5:20; రోమా 3:21-22; 4:11; 5:18; 1 కొరింధీ 1:30; 2 కొరింధీ 9:19; ఎఫెసీ 6:14; ఫిలిప్పీ 1:11; 3:9; హెబ్రీ 12:23 కూడా చూడండి.

[14]కాబట్టి విశ్వాసమాలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము (రోమా 5:1). లూకా 18:14; రోమా 3:24; 4:5; 5:10; 8:30; 10:4; 1 కొరింధీ 6:11; 2 కొరింధీ 5:19, 21; గలతీ 2:16-17; 3:11, 24; 5:4; ఎఫెసీ 1:7; తీతు 3:5,7 కూడా చూడండి.

**నిబంధన 15**

మనలను నీతిమంతులుగా తీర్చుటకు మూడవ దినము యేసు మరణము నుండి లేచియున్నాడు మరియు ఆయనను అనేకులు శరీరరీతిగా చూచుటను మేము ధృఢీకరిస్తున్నాము.[15]

ఆయన కేవలము మరణించినట్లు అగుపించటము లేక ఆయన ఆత్మ కొనసాగించబడినది లేదా ఆయన పునరుత్థానము ఆయనను వెంబడించిన వారి హృదయములలోనే నెరవేర్చబడినదనే ఆక్షేపణలను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 16**

యేసు పునరుత్థానమునకు ప్రధమ ఫలముగా ఉన్నారు, అనగా ఆయన పాపము మరణము రెండింటిని జయించియున్నాడు మరియు మనము కూడా నూతన జీవములోనికి లేపబడుటను మేము ధృఢీకరిస్తున్నాము.[16]

యేసు యొక్క మహిమపరచబడిన పునరుత్థాన శరీరము, సమాధిలో పెట్టబడిన శరీరమునకు భిన్నమైనదనుటను మేము ఉపేక్షిస్తున్నాము మరియు మన పునరుత్థానము కేవలము ఆత్మీయమైనది లేదా సూచన ప్రాయమైన సత్యమనుటను కూడా మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 17**

తండ్రియైన దేవుని కుడిపార్శ్వమున తన పరలోకపు సింహాసనమునకు యేసు ఆరోహణమయ్యెను, ప్రస్తుతము ఆయన రాజుగా పరిపాలించుచున్నాడు మరియు ఆయన శక్తి, మహిమతో కనబడునట్లు తిరిగివచ్చుటను మేము ధృఢీకరిస్తున్నాము.[17]

తన రాకడను గూర్చి యేసు పొరపాటుపడెను లేదా భవిష్యత్ కాలములో ఒక సమయానికి ఆయన పరిపాలన పొడిగించబడినదనే ఆరోపణను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 18**

పెంతెకోస్తు దినమున యేసు తన ఆత్మను క్రుమ్మరించెను, మరియు ఆయన తన ప్రస్తుత స్థితియందు తన సంఘమును కట్టుచున్నాడు, దానికి ఆయనే ప్రధానమైన శిరస్సుగాను మరియు ఏకైక రాజుగా నుండుటను మేము ధృఢీకరిస్తున్నాము.[18]

రోమా బిషప్‌ను యేసు తనకు ప్రతినిధిగా నియమించియున్నాడనుటను లేదా యేసుక్రీస్తునకు బదులుగా ఏ వ్యక్తి అయినా సంఘమునకు శిరస్సుగా లేక రాజుగా ఉండుటను మేము ఉపేక్షిస్తున్నాము.

---

[15]నాకియ్యబడిన ఉపదేశమును మొదటి మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. (1 కొరింథీ 15:3–5). యెష్షయా 53; మత్తయి 16:21; 21:1–5; 26:32; 28:1–10; లూకా 24:50–51; యోహాను 3:13; 20:17; 21:14; అపో.కా. 1:9–11; 2:25,32; 3:15, 26; 4:10; 5:30; 10:40; రోమా 4:24–25; 6:9–10; ఎఫెసీ 4:8–10; 1పేతురు 2:24–25 కూడా చూడండి.

[16]ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై, ఒక్కమారే చనిపోయెను గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు (రోమా 6:10), రోమా 5:10,12,14,17; 6:4,8,11; 10:19; 1 కొరింథీ 15:20,23,55; 2 కొరింథీ 1:9; 3:7; 4:10–11; ఎఫెసీ 2:6; కొలస్సీ 2:12; 2 థెస్సలొనిక 2:13; హెబ్రీ 2:9, 14; 1 యోహాను 3:14; ప్రకటన 14:4; 20:14 కూడా చూడండి.

[17]కాబట్టి వారు కూడివచ్చినప్పుడు – ప్రభువా, యీకాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా ఆయన – కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచికొని యున్నాడు; వాటిని తెలుసుకొనుట మీ పనికాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములదంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను. ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్లుచుండగా, వారు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనినయిద్దరు మనుష్యులు వారి యొద్ద నిలిచి – "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగివచ్చునని వారితో చెప్పిరి" (అపో.కా. 1:6–11). లూకా 24:50–53; అపో.కా. 1:22; 2:33–35; ఎఫెసీ 4:8–10; 1 తిమోతి 3:16 కూడా చూడండి.

[18]మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి; సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. (ఎఫెసీ. 1:22). 1 కొరింథీ 11:3–5; ఎఫెసీ 4:15; 5:23; కొలస్సీ 1:18 కూడా చూడండి.

**నిబంధన 19**

ప్రవక్తగా, యాజకునిగా మరియు రాజుగా యేసు పోషించే మధ్యవర్తిత్వ పాత్రను (***munus triplex***) ను మేము ధృఢీకరిస్తున్నాము.[19]

యేసుని కార్యము కేవలము ప్రవక్తగా, యాజకునిగా లేదా రాజుగా కార్యనిర్వహణ చేయుటకు పరిమితి చేయుటను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 20**

ప్రవక్తగా యేసు దేవుని చిత్తమును ప్రకటించుటను, రాబోవు సంగతులను ప్రవచించుటను మరియు దేవుని వాగ్దానములు ఆయనయందే నెరవేర్చబడుటను మేము ధృఢీకరిస్తున్నాము.[20]

యేసు ఎన్నడైనా ఒక అబద్ధ ప్రవచనము లేదా అబద్ధ వాక్యము చెప్పుటను లేదా తనను గూర్చిన ప్రవచన నెరవేర్పులో విఫలమగుటను లేదా భవిష్యత్తులో విఫలమగుటను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 21**

మెల్కిసెదెకు క్రమము చొప్పున యేసు మన గొప్ప ప్రధానయాజకుడైయున్నాడు, మనకొరకు పరిపూర్ణమైన బలియర్పణ అర్పించియున్నాడు మరియు తండ్రియెదుట నిరంతరము మన విషయమై విజ్ఞాపన చేయుటను మేము ధృఢీకరిస్తున్నాము.[21]

యేసు, లేవి గోత్రికుడు కానందున యూదా గోత్రపువానిగా మన యాజకునిగా ఉండుటకు అయోగ్యుడనుటను మేము ఉపేక్షిస్తున్నాము; క్రీస్తు ఒక బాధితునిగా, యాజకునిగా తన్నుతాను సామూహిక ఆరాధనకు నిరంతరము అప్పుజెప్పుకొనుటను మేము ఉపేక్షిస్తున్నాము; మరియు క్రీస్తు పరలోకములో యాజకుడయ్యాడు, భూమి మీద యాజకుడు కాదనుటను కూడా మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 22**

రాజుగా, భూమియందంతట మరియు ఆత్మీయ శక్తులన్నిటిపై సార్వభౌమాధికారము ఇప్పుడను, నిరంతరము కలిగియుండుటను మేము ధృఢీకరిస్తున్నాము.[22]

యేసుని రాజ్యము ఈ లోక సంబంధమైన రాజకీయ సంబంధమైన రాజ్యమునుటను మేము ఉపేక్షిస్తున్నాము మరియు ఈ లోక సంబంధమైన పరిపాలకులు తుదకు ఆయనకు జవాబుదారి కాదనటను మేము ఉపేక్షిస్తున్నాము.

---

[19]పూర్వకాలమందు నానసమయములలోను నానా విధములగాను ప్రవక్తల ద్వారా మనపితురులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతముందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, దేవదూతలకంటే ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నతలోకమందు మహామగుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను (హెబ్రీ 1:1-4). లూకా. 1:33; యోహాను 1:1-14; అపో.కా. 3:22; కొలస్సీ 1:15; హెబ్రీ 5:5,6 కూడా చూడండి.

[20]సహోదరులారా, మీరును మీ అధికారులును తెలియక చేసితిరని నాకు తెలియును. అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తలనోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను. ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియైయుండుట ఆవశ్యకము. మోషే యిట్లనెను – ప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును; ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను (అపో.కా. 3:17-22). మత్తయి 20:17, 24:3; 26:31, 34, 64; మార్కు 1:14-15; లూకా 4:18-19; 21; యోహాను 13:26; 21:22; 1 కొరింధీ 1:20; హెబ్రీ 1:2; ప్రకటన 19:10 కూడా చూడండి.

[21]అందువలన నిజమైన పరిశుద్ధ స్థలమును పోలి హస్తకృత్యమైన పరిశుద్ధ స్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను. అంతేకాదు, ప్రధానయాజకుడు ప్రతి సంవత్సరము తనది కాని రక్తము తీసుకొని పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించినట్లు, ఆయన అనేక పర్యాయములు తన్నుతాను అర్పించుకొనుటకు ప్రవేశింపలేదు. అట్లయినయెడల జగత్తు పునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసి వచ్చును. అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్నతానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణ చేయుటకై యొక్క సారే ప్రత్యక్షపరచబడెను. మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును. అలాగుననే క్రీస్తు కూడా అనేకుల పాపములను భరించుటకు ఒక్క సారే అర్పింపబడి, తనకొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును (హెబ్రీ 9:24-28), యోహాను 1:36, 19:28-30; అపో.కా. 8:32; 1 కొరింధీ 5:7; హెబ్రీ 2:17-18; 4:14-16; 7:25; 10:12,26; 1 పేతురు 1:19; ప్రకటన 5:6,8, 12-13; 6:1,16; 7:9-10, 14,17; 8:1; 12:11; 13:8,11; 15:3 కూడ చూడండి.

[22]ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను (1 కొరింధీ 15:25). కీర్తన 110; మత్తయి 28:18-20; లూకా 1:32; 2:11; అపో.కా. 1:16; 2:25,29,34; 4:25; 13:22,34,36; 15:16; రోమా 1:3;4:6; 2 తిమోతి 2:8; హెబ్రీ 4:7; ప్రకటన 3:7; 5:5; 22:16 కూడా చూడండి.

**నిబంధన 23**

యేసుక్రీస్తు తన మహిమలో తిరిగివచ్చి ప్రజలందరికి తీర్పుతీర్చి, తుదకు తన శత్రువులనందిరిని నిర్మూలము చేయుటను, మరణమును నాశనము చేయుటను మరియు నీతి పరిపాలన గల నూతన ఆకాశము, భూమిని ప్రవేశపెట్టునని మేము దృఢీకరిస్తున్నాము.[23]

ఆయన చివరి రాకడ క్రీ॥శ॥ 70లో జరిగినది మరియు ఆయన రాకడ, దానికి సంబంధించిన సంగతులు కేవలము సూచన ప్రాయముగా దృష్టించాలనుటను మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 24**

యేసు నామములో విశ్వాసముంచువారందరు ఆయన నిత్య రాజ్యములోనికి ఆహ్వానించబడుదురు, కానీ యేసులో విశ్వాసముంచనివారు నరకములో నిత్యమైన ఎరుకైన శిక్షను అనుభవించుటను మేము దృఢీకరిస్తున్నాము.[24]

అంత్యమున అందరూ రక్షించబడుదురనే (విశ్వజనీన ముక్తి) వాదమును మేము ఉపేక్షిస్తున్నాము; క్రీస్తు నందు విశ్వాసము లేకుండా మరణించువారందరూ సంపూర్ణముగా నాశనము చేయబడుటను (సర్వనిర్మూలనావాదం) కూడా మేము ఉపేక్షిస్తున్నాము.

**నిబంధన 25**

యేసు తన శత్రువులనందిరిని జయించిన తరువాత తన రాజ్యమును తండ్రికి అప్పగించుటను, అనగా నూతన ఆకాశము, నూతన భూమియందు దేవుడే సమస్తముగానుండుటను; విశ్వాసులు క్రీస్తును ముఖా ముఖిగా చూచుటను, ఆయన వలె మార్చబడుటను మరియు నిరంతరము ఆయనయందే ఆనందించుటను మేము దృఢీకరిస్తున్నాము.[25]

ఈ రాబోవు స్థితి కేవలము ఆత్మసంబంధమైనది లేక సూచన ప్రాయమైనది, లేదా అచ్చట మానవులకు వేరొక నిరీక్షణయుండుట లేక మరియొక నామముండుటను మరియు యేసు క్రీస్తునకు బదులుగా వేరొకదాని యందు రక్షణ కనుగొనుటను మేము ఉపేక్షిస్తున్నాము.

---

[23] ఇదియుగాక దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతినిగా నియమించినవాడు ఈయనే అని ప్రజలకు ప్రకటించి దృఢసాక్ష్యమియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను (అపో.కా. 10:42). యోహాను 12:48; 14:3; అపో.కా. 7:7; 17:31; 2 తిమోతి 4:1,8 కూడ చూడండి.

[24] మనుష్య కుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైనవాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్ని గుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరకుటయును ఉండును. అప్పుడు నీతిమంతులు తన తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. చెవులు గలవాడు వినునుగాక (మత్తయి 13:41–43). యెష్షయా 25:6–9; 65:17–25; 66:21–23; దానియేలు 7:13–14; మత్తయి 5:29–30; 10:28; 18:8–9; మార్కు 9:42–49; లూకా 1:33; 12:5; యోహాను 18:36; కొలస్సీ 1:13–14; 2 థెస్స 1:5–10; 2 తిమోతి 4:1,18; హెబ్రీ 12:28; 2 పేతురు 1:11; 2:4; ప్రకటన 20:15. కూడ చూడండి.

[25] అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును. ఎందుకనగా తన శత్రువులందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము. దేవుడు సమస్తమును క్రీస్తు పాదముల క్రింద లోపరచియుంచెను. సమస్తమును లోపరచబడియున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడియున్నదను సంగతి విశదమే. మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికే తానే లోబడును (1 కొరింథీ 15:24–28). యెష్షయా 65:17; 66:22; ఫిలిప్పీ 2:9–11; 2 పేతురు 3:13; 1 యోహాను 3:2–3; ప్రకటన 21:1–5; 22:1–5 కూడ చూడండి.